WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తిగత వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిలక్షరం - ప్రజల కోసం

వరంగల్

బుధవారం 30 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం


## మేడారానికి రైల్వే లైన్



**వరంగల్,**

తెలంగాణలో రైల్వే ప్రగతి పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రం అవసరాలకు తగినట్లుగా కేంద్రం రైళ్లను కేటాయించింది. కొత్త రైల్వే లైన్లు మంజూరు చేస్తోంది. అమృత్ పథకంలో అనేక రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే మణుగూరు? రామగుండం రైల్వే లైన్ నిర్మాణాన్ని స్పీడప్ చేసింది. భూసేకరణ యుద్ధప్రాతిపదికన కొనసాగించేందుకు ముఖ్య అధికారులను నియమిస్తోంది. ఈమేరకు అక్టోబర్ 16న ప్రత్యేక నోటీసులు ఇచ్చింది. దీంతో అధికారులు రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై అధికారులు చర్యలు చేపట్టారు. భూపాలపల్లి ఆర్డీవో, కాటారం సబ్ కలెక్టర్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ ఈ భూసేకరణ బాధ్యతలు చేపట్టారు. భూసేకరణ, పరిహారం చెల్లింపుపై కసరత్తు చేస్తున్నారు. మల్హార్‌రావు, కాటారం మండలాలు కాటారం సబ్ కలెక్టర్ - మిగతా3లో









## జనవరి నుంచి సన్నబియ్యం

**హైదరాబాద్**

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూపర్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను వరుసగా నెరవేరుస్తున్న ప్రభుత్వం.. తాజాగా చెప్పిన గుడ్ న్యూస్, పేద ప్రజలం దరికీ గొప్పవరమనే చెప్పవచ్చు.మధ్య తరగతి, ధనిక కుటుంబాలలో కనిపించే సన్నబియ్యం ఇక పేదలకు కూడా అందనున్నాయి. సూపర్ సిక్స్ పథకాల హామీతో అధికారం చేజిక్కించుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు పరచడంలో ఏమాత్రం - మిగతా2లో

## జనవరి నుంచి సన్నబియ్యం

-మొదటిపేజీ తరువాయి

వెనకడుగు వేసేది లేదని ఈ ప్రకటనతో మరోమారు నిరూపితమైంది. ఇప్పటికే పేదల స్వంత ఇంటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. మళ్లీ అదే పేదలకు జనవరి నుండి రేషన్ షాపుల ద్వారా, సన్న బియ్యం సరఫరా సాగిస్తామంటూ తాజాగా ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన జారీ చేశారు.రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు, ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.20వేల కోట్లతో ధాన్యం సేకరణ లక్ష్యంగా ఎంచుకోగా, ఈ సీజన్ లో 150 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నిర్ణయంతో పేద ప్రజల మద్దతు కూడగట్టుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా కనిపిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సమయం నుండి నిరుద్యోగ సమస్యకు శుభం కార్డు వేసే ప్రయత్నాలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. ఇటీవల ఎన్నో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం, పలు ఉద్యోగాలను కూడా భర్తీ చేసింది. అలాగే వృత్తి విద్యా కోర్సులలో రాణించే వారి కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యం వృత్తి నైపుణ్యత పెంచి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే. అంతేకాదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను కూడా అన్ని జిల్లాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.ఒకటి కాదు రెండు కాదు.. ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తూ.. తమ కోసం సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకోనుండగా, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీపై మంత్రి కొండా సురేఖ ట్వీట్ చేసి, మా ప్రభుత్వం.. అందరి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అంటూ కొనియాడారు.

**హరికృష్ణ, కిదాంబి శ్రీకాంత్ భేటీ**

జాతీయ క్రీడలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ చేశారు. మరో రెండేళ్లలో జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. త్వరలో బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని ప్రభుత్వం రెడీ చేయనుంది.లేటెస్ట్‌గా మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెండ్యాల హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరికృష్ణ తాను గెలుచుకున్న మెడల్‌ను చూపించారు. పోటీల సందర్భంగా ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని బ్యాడ్మింటన్ ప్లేయర్ పద్మశ్రీ కిదాంబి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో కాసేపు ముచ్చటించారు. ఆటగాళ్లు- ముఖ్యమంత్రి మధ్య స్పోర్ట్స్ యూనివర్సిటీ గురించి చిన్నపాటి చర్చ జరిగినట్టు సమాచారం.

## మేడారానికి రైల్వే లైన్

-మొదటిపేజీ తరువాయి

చూస్తుండగా, ఘన్‌పూర్, భూపాలపల్లి మండలాలను భూపాలపల్లి ఆర్డీవో చూస్తున్నారు. ఇక మేడారం మీదుగా రైల్వేలైన్ పనులు ముత్తారం, మంథని, రామగిరి, కమాన్‌పూర్ పెద్దపల్లి ప్రాంతాల పనులను పెద్దపల్లి అదనపు కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. మణుగూరు నుంచి భూపాలపల్లి, కాటారం, మల్హర్‌రావుపేట, ఘన్‌పూర్, భూపాలపల్లి మండలాల మీదుగా రామగుండం వరకు 207.80 కిలోమీటర్ల మేర బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్ పనులు చేపట్టనున్నారు.రామగుండం?మణుగూరు రైల్వేలైన్ నిర్మాణం పూర్తయితే బొగ్గు రవాణాకు కీలకంగా మారుతుంది. ఈ ట్రాక్ ఆలోచన 1999లో రాగా, 2013?14లో దీనిపై దృష్టిసారించారు. మొదట రూ.1,100 కోట్లకుపైగా ఖర్చు అవుతుందని భావించారు. ఇప్పుడు 3,600 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని భావిస్తున్నారు. ఈ ట్రాక్ నిర్మాణంతో భారత దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా బొగ్గు రవాణా సులువు అవుతుంది.ట్రాక్ నిర్మాణంతో అడవి తల్లులుగా కొలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయానికి చేరుకోవడం సులభం అవుతుంది. పర్యాటక ప్రదేశంగా విరాజిల్లుతుంది. మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ కొత్త రైల్వేలైన్ తాడ్వాయి గుండా వెళ్తుంది. దీంతో అమ్మల దర్శనం మరింత చేరువ అవుతుంది. ఈ రైలు మార్గం ములుగు, భూపాలపల్లి ప్రాంతాలకు సరుకు రవాణాను సులభతరం చేస్తుంది. వ్యాపార అభివృద్ధికి దోహదపడుతుంది.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అధిష్టానం గౌరవిస్తుంది

**జీవన్ రెడ్డి ఆశీర్వాదంతోనే ఎదిగాను..**

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలుగకుండా అధిష్టానం గుర్తిస్తుందని, ఆయనకు కష్ట కాలంలో మనం అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇటీవల హత్యకు గురైన కాంగ్రెసు నాయకుడు మారు గంగారెడ్డి సంతపసభ మంగళవారం జగిత్యాలలో నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనగా లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏండ్లు రాచరిక పాలన సాగించారని విమర్శించారు. కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన భరించమని తెలిపారు.కొత్తగా చేరివారికి కాకుండా పాత కార్యకర్తలకు గుర్తింపును ఇచ్చేవిధంగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేవిధంగా సీఎం, పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకుపోతానని లక్ష్మణ్ కుమార్ స్పష్టంచేశారు. జీవన్ రెడ్డి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని ,మారు గంగారెడ్డి లాంటి సీనియర్ నాయకుడు చనిపోతే ఎమ్మెల్సీ కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్టు భాధపడ్డారని అటువంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు.గంగారెడ్డి హత్య పట్ల జీవన్ రెడ్డి బాధతో ఉన్నారని ఆయన బాధను అధిష్టానం అర్థం చేసుకుందని ,తగిన గుర్తింపు ఇస్తుందన్నారు.మాములు కార్యకర్తలు గా ఉన్న నేను, చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లను జీవన్ రెడ్డి ఈ స్థాయిలో నిలిపారని కొనియాడారు. అధిష్టానంతో




కొట్లాడి మాకు టిక్కెట్లు ఇప్పించారని చెబుతూ జీవన్ రెడ్డి ఆశీర్వాదంతో మేము ఇంత ఉన్నతపదవిలో ఉన్నామని ఆయ నకు రుణపడి ఉంటామని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజ య్ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కార్యకర్తల కోసం పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి ఒంటరి కాదు రాష్ట్రంలోని లక్షలాది మంది కాంగ్రెసు కార్యక ర్తలు అండగా ఉన్నారని పేర్కొన్నారు.1996ఉప ఎన్నికల్లో అప్పటి సీఎం చంద్రబాబు జీవన్ రెడ్డి ని ఓడించాలని ఎన్నికుట్రలు పన్నిన ఓటర్లు నాయకుడిని చూసి జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. జగిత్యాల కాంగ్రెసు కు కంచుకోట అంటూ జీవన్ రెడ్డి మనకు నాయకుడు కావడం అదృష్టమని చెప్పారు. నేను ఎమ్మెల్యే అయ్యానంటే అది జీవన్ రెడ్డి చలవే నని ,అధిష్టానంతో కొట్లాడి టిక్కెట్లు ఇప్పించి గెలిపించారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి కి గౌరవప్రదమైన పదవి వస్తుందని, వచ్చే వరకు మనం నిద్రపోవద్దని సత్యం కార్యకర్తను కోరారు. కార్యక్రమంలో నాయకులు కొత్తమో హన్, బండ శంకర్, విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, శోభారాణి, అనిత, నందయ్య,కొంద్ర రాం చంద్రారెడ్డి,ఎల్లారెడ్డి, జితేందర్, జున్ను రాజేందర్, దుర్గయ్య, నక్క జీవన్, వేముల సుభాష్, మన్సూర్, రాంచంద్రారెడ్డి, మునిందర్ రెడ్డి, గంగాధర్, గోళ్ల తిరుపతి, చిట్ల లత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ముమ్మాటికి అసమర్థుడే

- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పొన్నం ప్రభాకర్ పై విమర్శలు
- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సతీష్ కుమార్ చర్చకు సిద్ధమా
- కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి



ఎల్కతుర్తి, అక్టోబర్29(ప్రజా జ్యోతి):

మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ముమ్మాటికి అసమర్థుడేనని కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ ఎమ్మెల్యే నా లేక హుస్నాబాద్ ఎమ్మెల్యేనా అని విమర్శించి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మరోసారి చాటుకున్నారని అన్నారు. 9 నెలల కాలం వ్యవధిలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఓడిపోయిన భ్రమలో మాట్లాడడం హుస్నాబాద్ నియోజకవర్గంలో చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను తెస్తున్నటువంటి నిధులను జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని అన్నారు. రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఎటువంటి నిధులు తీసుకురాకుండా కెసిఆర్ కుటుంబానికి సన్నిహితము అంటూ వొడితల కుటుంబం పబ్బం గడిపారని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచి ఎటువంటి అభివృద్ధి చేయకుండా మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని గెలుస్తామనుకున్నా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు అన్నారు. హుస్నాబాద్ అంటే పొన్నం పొన్నం అంటే హుస్నాబాద్ అనే రీతిలో హుస్నాబాద్ ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారము ప్రతి ఒక్క బ్రిడ్జిలకు, సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించడం జరిగింది ఈ వాస్తవాలు ప్రజలకు తెలవదు అనే ఉద్దేశంతో ఏదో ఒక సాకుతో మంత్రి హోదాలో అభివృద్ధయే లక్ష్యంగా ముందుకు పోతున్న పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శిస్తున్నారని అన్నారు. పొన్నం ప్రభాకర్ ను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు లేదని హెచ్చరించారు. హుస్నాబాద్ అభివృద్ధి అంటే ఏంటో మరి కొద్ది రోజుల్లో ఎల్కతుర్తి ముఖచిత్రం ముఖ ద్వారంతో చూపించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

-పనులు చేయకుండా బిల్లు డ్రా చేసినా కాంట్రాక్టర్లను& సంబంధిత అధికారులను అరెస్టు చేయాలి.
- ఓడిసి మెస్ జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి)

మహబుబాబాద్ జిల్లా: కొత్తగూడ మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల నిరసన కార్యక్రమం కు తరలి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు
గతంలో మండలం లో అభివృద్ధి పనులు చేసిన బిల్లులు రాక ఇబ్బందులు పడ్డ వారికంటే పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసుకున్న అధికార పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ మండల కేంద్రం లో భారీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఒడిసి ఎమ్మెస్ వైస్ జిల్లా చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క నియోజకవర్గం లో కొత్తగూడ మండలంలో పార్టీ నాయకులు పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని. ఇక్కడ ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉంటుందని ప్రజల ఆలోచించాలని పని చేయకుండా బిల్లు డ్రా చేసిన కాంట్రాక్టర్లను రికార్డు చేసిన ఏ ఈ .డి ఈ లను వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు .మాజీ సర్పంచులు .కార్యకర్తలు పాల్గొన్నారు

# బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

- బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ ల ద్వారా తక్షణ వైద్య సహాయం
- అత్యాధునిక సాంకేతికతతో అంబులెన్స్ లా ఏర్పాటు
- నిష్ణాతులైన వైద్యులు, శిక్షణ పొందిన వైద్య సిబ్బంది అందుబాటులో
- వరంగల్ వైద్యరంగంలో మరో ముందడుగు






హన్మకొండ, అక్టోబర్29(ప్రజా జ్యోతి):

నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో మానవులకు హార్ట్ స్ట్రోక్ తో పాటు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వయస్సుతో సంబంధం లేకుండా సహజంగా మారిపోయింది.బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన కొద్ది సమయంలోనే దానిని గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే రోగి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు ప్రాణాలను కాపాడగలుగుతాం. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తర్వాత రోగిని తరలించేందుకు అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్న అన్ని సౌకర్యాలతో కూడిన బ్రెయిన్ స్ట్రోక్ ఐసియు అంబులెన్స్ లను హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేయగా వాటిని మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డేను పురస్కరించుకొని హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో వెంటిలేటర్ తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐ సి యు అంబులెన్సు సేవలను ప్రారంభించామని తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ అనేది రెండు రకాలుగా ఉంటుందని ఒకటి బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడం, రెండవది రక్తం బ్లీడింగ్ అవ్వడం. బ్రెయిన్ స్ట్రోక్ రాగానే వీలైనంత తక్కువ సమయంలో ఏ రకమైన బ్రెయిన్ స్ట్రోక్ అనేది గుర్తించి దానికి వైద్యం అందించడానికి కావలసిన అన్ని సౌకర్యాలను అంబులెన్స్ లో ఏర్పాటు చేశామని అన్నారు. అంబులెన్సులో సౌకర్యాలతో పాటు నిష్ణాతులైన వైద్య సిబ్బంది ఉండటం చేత రోగికి కావలసిన సమయంలో తక్షణ వైద్య సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ అనేది ఆల్కహాల్, స్మోకింగ్, డ్రగ్స్ తీసుకునే వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని వీరితోపాటు బీపీ వ్యాధులు ఉన్నవారికి సైతం ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఎలాంటి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పటికీ సురక్షితంగా బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ లో రోగిని హాస్పిటల్ కు తరలించడంతోపాటుగా వ్యాధిని నిర్ధారించే వైద్య పరీక్షలు అన్నీ మెడికవర్ హాస్పిటల్ లో ఒకే చోట కలిగి ఉండి నిష్ణాతులైన వైద్య సిబ్బందితో వైద్యం అందించడం వల్ల రోగి మునుపటి స్థితికి చేరుకోగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్,మెడికవర్ వైద్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్. తెలుగు రామకృష్ణ, డాక్టర్. ప్రియాంక, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లక్ష్మి దీపక్, డాక్టర్. నవీశ్వర్, డాక్టర్ నమ్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ధన్వంతరి జయంతి వేడుకలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

నగరంలోని హంటర్ రోడ్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (ధర్మసాగర్) లో ధన్వంతరి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సల్ల శైలజ అధ్యక్షతన ధర్మసాగర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డా. జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుర్వేద ప్రాముఖ్యత యోగ విద్యాభ్యాసం వల్ల కలిగే ప్రయోజనాలు, యోగ విద్యావేశిష్ఠాన్ని కూలంకషంగా వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎంతటి జటిలమైన అనారోగ్య సమస్యలైనా వ్యాధి నిర్మూలన చేసి పునరుజ్జీవనం కలిగించే శక్తి ఆయుర్వేద వైద్య విధానానికి ఉందని విద్యార్థులకు తెలిపారు. అలాగే విద్యార్థులు ఆయుర్వేద వైద్య విద్యను అభ్యసించి సామాజిక సేవ చేయడానికి సన్నద్ధం కావాలని పునరుద్ఘాటించారు. ఈ



కార్యక్రమంలో డా. సర్వేశ్యం, ఫార్మసిస్టులు డా. శ్రీకాంత్, స్వర్ణలత పాఠశాల ఉపాధ్యాయులు దేవి ప్రసాద్, ఇందిరా, శ్రీలక్ష్మి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసి జిల్లా కౌన్సిల్ సమావేశం

**– సోషల్ మీడియా ఇన్చార్జిగా రామ రాజేష్ కన్నా నియామకం**



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

నగరంలోని బాలసముద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజా గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన కార్మికుల పరిస్థితి అద్వానంగా ఉందని అన్నారు. ఏఐటీయూసీ కార్మికుల పక్షాన ఏఐటియుసిగా ఆవిర్భావించి 105 సంవత్సరాలు గడిచింది. కార్మికులు పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలతో 29 కార్మిక చట్టాలు ఒకరు 4 కోడ్లను మార్చి కార్మిక వర్గానికి నష్టం చేశారని అన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ అన్యాయం చేస్తున్నారని సంస్కరణ పేరుతో కార్పొరేట్కు అనుకూలంగా విధానాలు రూపొందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ ప్రైవేటుకరణ చేస్తూ ఉద్యోగాలు కార్మికులకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తున్నారన్నారు. 1920లో అక్టోబర్ 31న మొట్టమొదటి కార్మిక




సంఘంగా దేశంలో స్థాపించబడిన నాటి నుండి కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం సమరసిర పోరాటాల నిర్వహిస్తూ ప్రస్తుతం అమలు చేస్తున్న మెజార్టీ కార్మిక చట్టాలను రూపొందించడంలో ఏఐటియుసి క్రియాశీల పాత్ర పోషించింది. అన్ని రంగాల్లో కార్మిక హక్కులు పరిరక్షణ కోసం కార్మికులను సంఘటితపరిచి సంఘాలను నిర్మించి పోరాటాల నిర్వహిస్తూ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా ఏఐటియుసి కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని ఉద్యమాలు నిర్వహిస్తామని అదేవిధంగా కార్మిక వ్యతిరేక విధానాలకు అలుపెరగని పోరాటం చేస్తామని అన్నారు. అక్టోబర్ 31న ప్రతి మండల మరియు వాడవాడలో ఎర్రజెండాలు ఎగరాలని ఉద్యోగులకు పిలుపునివ్వడం జరిగింది. జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా రామ రాజేష్ ఖన్నా ను ప్రకటిస్తూ హనుమకొండ జిల్లా ఎఐటియుసి ఇంచార్జ్ జక్క రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్ముల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఆటో యూనియన్ నాయకులు దుర్గాప్రసాద్, వ్యవసాయ నాయకులు లంక దాసరి అశోక్, ఈ హనుమకొండ జిల్లా భవన నిర్మాణ రంగా నాయకులు గుంటి రాజేందర్, కుమార్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'వేం' ను కలిసిన ముత్యాల విజయ్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని వరంగల్ నగరానికి చెందిన ముత్యాల విజయ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మూసి నది పునర్జీవం, ప్రక్షాళన చేయడానికి దక్షిణ కొరియాలోని హనూ నదిని పరిశీలించి దిగ్విజయంగా స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ముత్యాల విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తాన్ని

**–అందజేసీన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి మండలం అక్టోబర్ 29 ప్రజాజ్యోతి.**

ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ కష్టాలలో ఉన్న వారికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి మనోధైర్యాన్ని అందించిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.గత కొద్ది రోజుల క్రితం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కోరం రజిత వ్యవసాయ పనులను పూర్తి చేసుకుని వస్తుండగా రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరడం జరిగింది రజిత హైదరాబాదులోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. వారికి ఆస్పత్రి ఖర్చు నిమిత్తం తన ఫౌండేషన్ నుండి 21000/- వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. రజిత తొందరగా కోలుకోవాలని దేవుని ప్రార్థించారు.తాను సంపాదించిన ఆస్తిలో ఆపదలో ఉన్న వారికి పేదవారికి సహాయం చేస్తూ తాను ఆనందంగా ఉంటున్నాని పరిపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# మరిపెడ హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రం లో మహా అన్నదానం

**– సౌందర్యహరి పారాయణ బృందం ఆధ్వర్యంలో కోటి గౌరమ్మల పూజ**



**మరిపెడఅక్టోబర్29(ప్రజా జ్యోతి)**

హరి హర పుత్ర అయ్యప్ప జన్మ దినోత్సవ ఉత్తరషాడ నక్షత్రంపురస్కరించుకుని ఆలయంలో స్వామి వారికి శ్రీ భ్రమరంభ మల్లికార్జున సహిత హరిహర అయ్యప్ప ఆలయ శాశ్వత ఛైర్మన్ జ్యోషిత్ మణికంఠ ఆధ్వర్యంలో గోలి పద్మా శ్రీనివాస్ దంపతులఆధ్వర్యంలో స్వామి వారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కోటి గౌరమ్మల్లో భాగంగా ప్రత్యేకంగా గౌరమ్మ లని తయారు చేసిన సౌందర్యలహరి పారాయణ బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈకార్యక్రమంలో గోలి పద్మ,ఉల్లి అపర్ణ, బొల్లం నవత,ఎర్రమల్ల మానస,తల్లాడ ఉమా, చల్ల ఉషా,సుజాత, హరిత,కల్పన తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదరణ వితరణ జరిగింది.

# సీపీఎం పట్టణ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్ ఎన్నిక

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



సీపీఎం పట్టణ 8వ మహాసభలు నర్సంపేట పట్టణంలోని ఐఎంఎ పంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది, ఈ మహాసభలలో ప్రతినిధులు నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.పట్టణ కమిటీ కార్యదర్శి గా హన్మకొండ శ్రీధర్ పట్టణ కమిటీ సభ్యులుగా గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి ని మహాసభ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్బంగా సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ..రాబోయే కాలంలో పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని తెలియజేసారు, సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పట్టణ కమిటీ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# స్వయం సహకార సంఘాలకు ఐదున్నర కోట్లు వడ్డీ లేని రుణాలు






**-మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**-వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే**

నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఐదున్నర కోట్ల రూపాయల చెక్కులను అందజేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. స్వయం సహకార సంఘాలకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట మండలంలోని 11 గ్రామాలకు గాను 55 గ్రూపులకు ఐదున్నర కోట్ల రూపాయలు కుటీర పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు గాను మహిళా సాధికారత కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని గ్రామాలలో ఇంటి పరిసరాలలో కూరగాయల చెట్లు పెట్టడం, కోళ్లు మేకలు పెంపకం, పాల ఉత్పత్తులు చేయడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని, మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉన్నారు కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలని సంవత్సర కాలం పాటు చేసిన కష్టం తో వచ్చిన డబ్బు ఒక్కరోజు అనారోగ్యంతో పోతుందని అందువల్ల ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 20 రూపాయలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం హెల్త్ పాలసీలు తీసుకోవడం ద్వారా కుటుంబంలో ఆర్థికంగా చితికి పోకుండా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అడిషనల్ డైరెక్టర్,ఎంపీడీవో, మండల సమైక్య అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కలిసిన నూతన ఆర్డీఓ



నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట ఆర్డీవో గా బదిలీపై వచ్చిన సందర్భంగా నేడు ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది.

# అక్రమ టపాసుల నిల్వలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**- రూ.47,65,775/- ల బాణాసంచ స్వాధీనం**

వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకరాశి కుంట, శాంతినగర్ లో అనుమతి లేకుండా అక్రమంగా భారీ ఎత్తున నిల్వ ఉంచిన టపాసులను మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. శాంతి నగరంలోని ఎస్ ఆర్ బేకరీ అండ్ జనరల్ స్టోర్ దుకాణం నిర్వాహకులు భారీ ఎత్తున టపాసులు నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచార మేరకు మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి టపాసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ రాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా సుమారు రూ. 47,65,775/- ల విలువగల టపాసులను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి విచారణ కొరకు నిందితులను మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించినట్లు తెలియజేశారు.

# చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

మరిపెడ,అక్టోబర్29 (ప్రజా జ్యోతి)




జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీ అధ్యక్షులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024కుసంబంధించిన గోడ పత్రిక ( పోస్టర్ ) ముఖ్య అతిథి డాక్టర్ జీవన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామ్మోహన్ ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరము కూడా ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను పాఠశాల స్థాయి, మండల స్థాయి,జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి ఇలా నాలుగు దశలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి మరియు శాస్త్రీయ దృక్పథంపెంపొందుతుందనితెలియజేశారుకనుక, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్నటువంటి 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులను పాల్గొనే విధంగా చూడాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు అన్ని పాఠశాలల ప్రధానాచార్యులు మరియు యాజమాన్యాలు సహకారించాలని కోరారు.ముఖ్య అతిథి డాక్టర్ జీవన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏ విషయం నైనా గుడ్డిగా నమ్మకుండా,శాస్త్రీయ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. తార్కిక బుద్ధితో ఎలా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలో విద్యార్థులకు సాధారణ ఉదాహరణలతో అర్థం చేయించారు.రాష్ట్ర బాధ్యులు లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ఈ పరీక్షను మొదట పాఠశాల స్థాయి నవంబర్ 07న, ఆ తర్వాత మండల స్థాయి నవంబర్ 21న, తర్వాత జిల్లాస్థాయి నవంబర్ 28న, చివరిగా రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14, 15, 16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో మండల మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పరీక్ష పత్రాల కొరకు మండల చెకిముకి కన్వీనర్ షేక్ సుభాన్ ను 9704603065 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ లెక్చరర్ డాక్టర్ సురేందర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బోటనీ జూనియర్ లెక్చరర్ వీరస్వామి,జెవివి ఉపాధ్యక్షులు నందిగామ జనార్ధన చారి,సమతా కన్వీనర్ రాజకుమారి, కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు దేవుల,నెహ్రూ,ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్,ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం,బాబురావు, అనిత,మంజుశ్రీ,సుధా మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయుతోనే హక్కుల సాధన

- అర్హులైన జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం తీసుకోవాలి
- కొత్త ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు
- టీయూడబ్ల్యూజే ఐజేయు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్



మరిపెడ,అక్టోబర్29 (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలోనే అర్హులైన జర్నలిస్టులు,నిరుపేద జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే ఐజేయు నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనియన్ సభ్యుల నుంచి ఇళ్ల స్థలాల కేటాయింపులకు సంబంధించి నమోదు చేసుకున్న దరఖాస్తులను మరిపెడ,దంతాలపల్లి, నరసింహుల పేట, చిన్న గూడూరు మండలాల వారిగా మంగళవారం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జర్నలిస్టు వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ మెంబర్ బండి సంపత్ హాజరై దరఖాస్తు పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మానుకోట జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా రాష్ట్ర అకాడమీ చైర్మన్ పిలుపుమేరకు జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అర్హులైన జర్నలిస్టులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు.ఆయా మండలాల్లో జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారు ప్రభుత్వం ప్రకటించే నియమ నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ వేదికగా రాష్ట్రంలోని అందరు జర్నలిస్టులను ములాఖాత్ కానున్నట్లు తెలిపారు. అదే వేదికగా జర్నలిస్టుల సమస్యలను అర్హులైన జర్నలిస్టులను వారికి కావలసిన విధి విధానాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీలను ప్రకటించుకున్న దంతాలపల్లి, నరసింహుల పేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను శాలువాతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని తమకు అనుబంధం గా పని చేస్తున్న ప్రెస్ క్లబ్ లకు యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని,వారికి అండ దండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిర రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా లచ్చయ్య, జిల్లా కోశాధికారి బీవీ రమణ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అక్తర్ పాషా,మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాష, మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ రియాజ్ పాషా,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి, యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, యూనియన్ కోశాధికారి పి. చంద్రశేఖర్,గౌరవ సలహాదారులు గాడి పెల్లి శ్రీశైలం,శ్రీరంగం శ్రీనివాస్,పసునూటి వేణు,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్, జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు,రేఖ అశోక్,సంజీవ, శానవాజ్,బోడ శ్రీను, సత్య శ్రీను, సాయి, బోడపట్ల వెంకన్న,బోడ పట్ల సతీష్,టి సురేష్, ఉప్పల రమేష్,షేక్ ఫక్రుద్దీన్,కారంపూడి వెంకటేశ్వర్లు,వెంకన్న బి,చింత వెంకన్న, దంతాలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి, సీనియర్ జర్నలిస్టులు ఈనాడు వెంకన్న,రవి, సీనియర్ కాశయ్య, నరసింహుల పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకన్న,యూనియన్ మాజీ అధ్యక్షుడు రవి, సీనియర్ జర్నలిస్టులు విద్యాసాగర్,శ్రీనివాస్, జర్నలిస్టులు గణేష్, యాకూబ్,యాకన్న, చిన్న గూడూరు సీనియర్ జర్నలిస్టు శ్రీను, విజయ్, ఉపేందర్,శేఖర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 29(ప్రజాజ్యోతి)

కంబాలపల్లి ఊరిలో డీఎస్సీ-2024 లో ఉద్యోగాలు సాధించిన 12 మంది ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. మంగళవారం తేది 29/10/2024 న స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి మరియు శ్రీ సోమరపు వీరాస్వామి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి ఊరిలో డీఎస్సీ-2024 లో ఉద్యోగాలు సాధించిన 12 మంది ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే డా మురళీ నాయక్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుండడం అభినందనీయమని అన్నారు, అలాగే శ్రీధర్ రెడ్డి సొంత ఊరిలో 12 మందికి ఉద్యోగాలు రావడం వల్ల ఆ ఊరికి మంచి పేరును తీసుకొచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ కలుగుతున్నారు అనేదానికి కంబాలపల్లిలో 12 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం దీనికి నిదర్శనం అన్నారు. మనం చదువులో రాణించాలంటే కసితో, పట్టుదలతో చదవాలి. నేను చదివిన స్కూల్లో కాస్తో కూస్తో ఆర్థికంగా ఎంతో వెనుకబడిన చదువు పట్ల ఆసక్తి చూపాలని, చదువుతోనే శాసించాలని, విద్యార్థులతో ఎక్కువ సమయం గడిపేది మా గురువులు. విద్యార్థులు ఉపాధ్యాయులను అవహేళన చేయకుండా ఉపాధ్యాయులు చెప్పినటువంటి విధంగా సన్మార్గంలో నడవాలని తెలియజేశారు.అలాగే శ్రీ సోమారపు వీరాస్వామి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీ సోమరపు వీరాస్వామిని కూడా అభినందించడం జరిగింది.అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అలాగే తాను పుట్టిన ఊరిలో ఉద్యోగాలు పొందిన 12 మంది ఉపాధ్యాయులకు పేరు పేరునా అభినందనలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో పి రామయ్య, ఉపాధ్యాయులు సోమ విష్ణువర్ధన్ ,ఉప్పలయ్య, సోహన్ బి, శిభారాణి ,ఝాన్సీ, అల్లి సతీష్, కాసం శ్రీనివాసరావు ,గ్రామ అధ్యక్షులు చీరిక ఉపేందర్ రెడ్డి ,విద్యావంతులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

- ఆత్మకూరు యువకులను అభినందించిన ఏసీపీ



ఆత్మకూరు, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):

యువత రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం పరకాలలో పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా పరకాల డివిజన్ పోలీసులు రక్త దానం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో ఆత్మకూరు సీఐ సంతోష్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు యువకులు తరలి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ ఆత్మకూరు యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# బిజెపిసభ్యత్వ కార్యక్రమానికి

-జిల్లా అధ్యక్షులునిషిధర్ రెడ్డి



టేకుమట్లఅక్టోబర్29 ప్రజాజ్యోతిన్యూస్

మండలకేంద్రంలోబిజెపిసభ్యత్వనమోదుకార్యక్రమంలోభాగంగాసభ్యత్వనమోదుకన్వీనర్‌కోకన్వీనర్లతోసమావేమునుమండల బిజెపిఅధ్యక్షులుదేశెట్టిగోపాల్‌ఆధ్వర్యంలోనిర్వహించగా. ఈకార్యక్రమానికిజయశంకర్ భూపాలపల్లిజిల్లాబిజెపిపార్టీఅధ్యక్షులుఏడునూతులనిషిదర్ రెడ్డిహాజరైనారు.అనంతరంవారు మాట్లాడుతూమండలంలోఅధికమొత్తంలోసభ్యత్వాలునమోదు చేయించాలనిజిల్లాలోనేటేకుమట్లమండలంసభ్యత్వనమోదువిషయంలోమొదటిస్థానంలోఉండాలనిఈయొక్కసభ్యత్వంలోఆన్లైన్ ద్వారానమోదుచేపించాలనిసభ్యత్వనమోదుద్వారానేరాబోవుస్థానిక ఎన్నికలలోఉపయోగపడుతుందనిస్థానికంగాఎంపీటీసీలు, సర్పంచ్లుగాగెలవడానికిదోహదపడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలోబిజెపిమండలప్రధానకార్యదర్శిగుర్రపు నాగరాజుగౌడ్ , జిల్లా నాయకులుకూరసురేందర్ రెడ్డి, సభ్యత్వనమోద మండలఇన్చార్జిదుగ్యాలరామచంద్రారావు,మండలనాయకులు రామారావు, జక్కుల కుమార్, మధు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్

**- ఆయుధాలు మరియు వివిధ విభాగాల ప్రదర్శన**
**-సిఐ కె.రామచంద్రర్ రావు**



భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)

మహాదేవపూర్ పోలీసు స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు లో భాగంగా మంగళవారం రోజున మండలంలో గల గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శనకు అవకాశం కల్పించారు. పోలీస్ స్టేషన్ లో వివిద విభాగాలు అయినటువంటి రిసెప్షన్ లు ఫిర్యాదుల స్వీకరణ,ఆన్ లైన్ ఎఫ్ఐఆర్ నమోదు, ఫింగర్ ప్రింట్ డివైస్, బ్రీత్ అనలైజర్ పరికరం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, లాకప్ రూమ్, మహిళా సహాయ కేంద్రం మొదలగు వాటి గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు ఏ ఆర్ ఎస్ ఐ సంపత్ విద్యార్థులకు ఆయుధాలను ప్రదర్శించి వాటి యొక్క పనితనం, కెపాసిటీ మరియు ఉపయోగాలను వివరించారు. అనంతరం సిఐ విద్యార్థులతో మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ నందు సిఐ సమావేశమై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మీకు ఏదైనా సమస్య అనిపిస్తే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రామచంద్రర్ రావు మరియు ఎస్సై పవన్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్

# పశువుల కొట్టంలా పాఠశాల భవనం



ఆత్మకూరు, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):

పాఠశాల భవనం పశువుల కొట్టంలా మారింది. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామ (ఆమ్లెట్ విల్లేజ్) శివారు గ్రామమైన ఒగ్గోనిపల్లి గ్రామంలోని పాఠశాల పశువుల కొట్టంలా మారింది. గ్రామంలో విద్యార్థులు లేక పోవటంతో పాఠశాలను మూసివేశారు. దీంతో స్కూల్ భవనం నిరుపయోగంగా ఉండటంతో బాత్ రూమ్స్, తరగతి గదులు, కారిడార్లు వ్యర్థాలతో నిండుతున్నాయి. గతంలో ఈ గ్రామంలో రెండు బిల్డింగ్స్, టాయిలెట్స్, హ్యాండ్ వాష్ కోసం నిర్మాణాలు చేశారు. విద్యార్థులులేక స్కూల్ మూసివేయటంతో స్కూల్ బిల్డింగ్ నిరుపయోగంగా ఉంటుంది. అధికారులు చొరవ తీసుకొని స్కూల్ బిల్డింగ్ అంగన్వాడీ సెంటర్ లేదా ఇతర అవసరాలకు ఉపయోగించేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్‌హౌస్

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)

విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని, ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన దాదాపు 500 మంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా భూపాలపల్లి జిల్లా పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఓపెన్ హౌస్ కార్యక్రమం లో భాగంగా, విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు, షీ టీమ్స్, ట్రాఫిక్, పోలీస్ విధులు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు,జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎదెచ్చగా అక్రమ ఎరువుల దందా

**-తనిఖీలు నిల్ రవాణా ఫుల్......**
**-తెలంగాణ టు మహారాష్ట్ర అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్ గా మారిన మహాదేవపూర్**



భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అక్రమ ఎరువుల దందాకు అడ్డగా మారుతోందని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. మహాదేవపూర్ మండలం లోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల నుండి అక్రమంగా ఫెర్టిలైజర్ కు సంబంధించిన ఎరువులు సరిహద్దు దాటి మహారాష్ట్రకు తరలిపోతున్నాయని అయన అన్నారు. అంతేకాకుండా నాణ్యమైన ఎరువులను రైతులకు అందించకుండా నాసిరకం ఎరువులను సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని దీంతో సన్న కారు రైతులు చాలావరకు నష్టపోతున్నారని, అలాంటి సన్న కారు రైతులను పట్టించుకునే నాధుడే కరువాయాడని ఎద్దేవా చేశారు. సరిహద్దులు దాటి ఎదేచ్ఛగా పట్టపగలే అక్రమ రవాణా జరుగుతుంటే ఆపే వ్యవసాయ శాఖ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకొని విధులు నిర్వహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తక్కువ ధర కలిగిన ఎరువులను అధిక రేటుకు మహారాష్ట్రకు విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని , నాసిరకం ఎరువులను మండలానికి చెందిన రైతులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నాను. తాజాగా ఓ ఫర్టిలైజర్ షాప్ ముందు ఓ రైతు ఆందోళన చేసిన సందర్భం సైతం ఉందని గుర్తు చేశారు. ఓవైపు ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంటే ఫెర్టిలైజర్ షాపుల యజమానులు మాత్రం నాసిరకం ఎరువులు విక్రయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులపై జిల్లా స్థాయి అధికారులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని బెల్లంపెల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకంపై అవగాహన

**- 70 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అభయ్ కార్డు పొందాలి**



వాజేడు, ప్రజాజ్యోతి:

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం వివరాల గురించి వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ మధుకర్, పల్లె దావకాన వైద్యాధికారి డాక్టర్ జ్ఞానస లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల సబ్ సెంటర్ ల లోని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, పేషెంట్లకు, గ్రామస్తులకు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కార్యక్రమంపై అవగాహన కల్పించుట కొరకు మంగళవారం టెలిక్యాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకంలో పేద, ధనిక తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్య బీమా లభిస్తుందని, 70 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు ద్వారా అభయ్ కార్డు పొందాలని, పిఎంజేఏవై పోర్టల్ లో అప్లై చేసుకోవాలని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా 5 లక్షల రూపాయల లబ్ది పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రగల్లపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ధన్వంతరి జయంతి వేడుకలు

వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

నగరంలోని హంటర్ రోడ్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (ధర్మసాగర్) లో ధన్వంతరి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సల్ల శైలజ అధ్యక్షతన ధర్మసాగర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డా. జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుర్వేద ప్రాముఖ్యత యోగ విద్యాభ్యాసం వల్ల కలిగే ప్రయోజనాలు, యోగ విద్యావేశిష్ఠాన్ని కూలంకషంగా వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎంతటి జటిలమైన అనారోగ్య సమస్యలైనా వ్యాధి నిర్మూలన చేసి పునరుజ్జీవనం కలిగించే శక్తి ఆయుర్వేద వైద్య విధానానికి ఉందని విద్యార్థులకు తెలిపారు. అలాగే విద్యార్థులు ఆయుర్వేద వైద్య విద్యను అభ్యసించి సామాజిక సేవ చేయడానికి సన్నద్ధం కావాలని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డా. సర్వేశ్యం, ఫార్మసిస్టులు డా. శ్రీకాంత్, స్వర్ణలత పాఠశాల ఉపాధ్యాయులు దేవి ప్రసాద్, ఇందిరా, శ్రీలక్ష్మి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



# తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

-ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి.

భీమదేవరపల్లి అక్టోబర్ 29, ప్రజా జ్యోతి

. ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ తల్లి మాట్ల కొమరమ్మ 11 సంవత్సరాల వర్ధంతిని వంగర గ్రామంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె జ్ఞాపకార్థం వంగర సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.11 సంవత్సరాల క్రితం క్యాన్సర్ తో మరణించగా మాట్లా వెంకటస్వామి మాదిగ తల్లి ఆత్మ శాంతించాలని వెంకటస్వామి వాళ్ళ తల్లి సమాధికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వంగర మాజీ సర్పంచ్ కండె రమేష్,మాజీ ఉపసర్పంచ్ నల్లగొని రాజు,అంబేద్కర్ సంఘ నాయకులు కండె చక్రపాణి,మాజీ వార్డ్ నెంబర్ గిన్నారపు కుమారస్వామి,గజ్జల వెంకటస్వామి,కండే సంజీవ్, కడారి బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో పసుల కోటయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ వెంకటాపూర్ మండల ప్రథమ మహాసభ జరిగింది. ఈ మహాసభకు వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజా సమస్యలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రజా సమస్యలు విస్మరిస్తుందని విమర్శించారు.మండలంలో రెవెన్యూ భూముల సమస్య తీవ్రంగా ఉందని కాస్తు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.వలస ఆదివాసీల గూడాలకు తాగునీరు సౌకర్యం,విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు.రైతులందరికీ పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రత్నం రాజేందర్,బి.సాంబ శివ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి గపూర్,ప్రవీణ్, మండల నాయకులు అల్వాల ఐలయ్య,బ్రహ్మ చారి,సాంబయ్య,రెడ్డి రామ స్వామి,రెడ్డి సంపత్,ఊర పెద్ది స్వామి,మడకం నరేష్, రాజమొగిలి,రాములు,నాగ రాజు,రాజయ్య,ఉంగయ్య, లోకేష్,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలిక అదృశ్యం

-అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై అనుమానం

ఆత్మకూరు, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):

ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన పెంతాల ఆకాంక్ష (17) అనే మైనర్ బాలిక మంగళవారం అదృశ్యమైనట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం .. ఆకాంక్ష కుట్టు మిషన్ దగ్గరికి వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళింది. తల్లి దండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లారు. ఆ సమయంలో ఆకాంక్ష బండి మీద వెళ్తున్నట్లు వీరికి అనుమానంగా కనిపించింది. కుట్టు మిషన్ దగ్గరికి వెళ్లి చూడగా కనిపించ లేదు. చుట్టు పక్కల వారి ఇండ్లలో చూసిన కనిపించలేదు. బండి మీద వెళ్తున్న అమ్మాయి ఆకాంక్ష అని బాలిక తల్లి దండ్రులు నిర్ధారణకు వచ్చారు. అక్కంపేట గ్రామానికి చెందిన గొనె శివ అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు బాలిక తల్లి దండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక తండ్రి విజేందర్ ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు

– మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు



భీమదేవరపల్లి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి

కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బి ఆర్ ఎస్ కు లేదని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలుగురి రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హుస్నాబాద్ శాసనసభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి ధ్యేయంగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన వాక్యాలపై మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రెండు పర్యాలు ఎమ్మెల్యేగా ఉండి శాసనసభలో మాట్లాడలేనటువంటి దుస్థితిలో ఉన్న మీరు మంత్రి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదా అని అన్నారు. హుస్నాబాద్ ని మూడు ముక్కలు చేసిన చరిత్ర ఒడిడతల సతీష్ కుమార్ కే చెందుతుందని వాక్యానించారు. 10 ఏళ్లలో జరగని అభివృద్ధి పది నెలల్లో జరుగుతుంటే చూసి ఓర్వలేని దుస్థితిలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఏద్దేవా చేశారు. గౌరవెల్లి కి నిధులు తీసుకురావడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ,గ్రామాల్లో రోడ్లు ,నీటి వసతి బోర్లు , తాగునీటి సమస్య లేకుండా చూసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని అన్నారు బిఆర్ఎస్ హయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అలాంటి సంస్కృతి కాంగ్రెస్ పార్టీ కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజ కొంటుందని రైతులకు సూచించారు. ఐ కెపీ సెంటర్ల ద్వారా వడ్లు కొనుగోలు చేస్తూ రెండు మూడు రోజుల్లో రైతుకు డబ్బులు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లోని గ్రామాలు మరింత అభివృద్ధి కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, నరేందర్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుక్కను తప్పించబోయి చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి







సంగెం(ప్రజాజ్యోతి):
మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన జనగాం ప్రభాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే మృతుడు శనివారం ఎల్గూర్ రంగంపేట లో ఉన్న తన అక్కయ్య పెద్దగోని రజిత బానుప్రసాద్ వాళ్ళ ఇంటికి వెళ్లి సాయంత్రం తిరిగి తన ఇంటికి(ఆశాలపల్లి)వెళ్తుండగా సంగెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల దగ్గర అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొనడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది.ఇది గమనించిన స్థానికులు 108కి ఫోన్ చేసి అంబులెన్స్ లో ఎంజీఎం కు తరలించారు.చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 10:37 నిమిషాలకు చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు.నా కుమారుడి మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి జనగాం ప్రవీణ్ కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

## బచ్చన్నపేట నూతన తహసీల్దారుగా

-ప్రకాష్ రావు



బచ్చన్నపేట అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):
స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కార్యాలయంలో డిఏవోగా పనిచేసిన ప్రకాష్ రావు బచ్చన్నపేట నూతన ఎమ్మార్వోగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. మండలంలోని రైతులకు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న దళారులను నమ్మకుండా నేరుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించా లని కోరారు.గతంలో బచ్చన్నపేట మండల తహసీల్దారుగా పనిచేసిన మహిపాల్ రెడ్డి దేవరుప్పుల కు బదిలీ అయ్యారు.

## నవంబర్ 6న కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థాన హుండి లెక్కింపు

భీమదేవరపల్లి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి....
నవంబర్ 6న కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఉంటుందని దేవాలయ కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు ప్రకటనలో తెలిపారు. ఉండి లెక్కింపు కార్యక్రమంలో స్థానికులు ,ఉత్సాహంతులు పాల్గొనాలని కార్యనిర్వాహణాధికారి కోరారు. రానున్న బ్రహ్మోత్సవాలకు ముందు హుండీ లెక్కింపు కార్యక్రమం ఉంటుంది కావున అందులో భాగంగా నవంబర్ 6న హుండి లెక్కింపు జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉత్సవంతులు పాల్గొనాలని సూచించారు.

## రేషన్ బియ్యం పట్టివేత



గంగారం అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి)
మహబూబాబాద్ జిల్లా: గంగారం మండలంలోని మడగూడెం నుంచి సోమ వారం రాత్రి 11 గంటలకు వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గ్రామస్థులు గంగారం సెంటర్లో పట్టుకున్నారు. వీటి విలువ సుమారుగా రూ.లక్ష వరకు ఉండొచ్చని అంచనా పందెం గ్రామానికి చెందిన ఓ.ఆటోడ్రైవర్ గిరిజనుల నుంచి తక్కువరేటుకు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు రూ.30 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. వాహనంతో పాటు డ్రైవర్ వివరాలను స్థానిక ఎస్ఐ.రవి కుమార్ సేకరించినట్లు తెలిసింది.

# చింత వద్దు.. చెంత ఉంటా

- నిరుపేద వృద్ధులకు అభయం
- కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లూరి గంగాధర్



దోర్నకల్ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి
ప్రభుత్వం మిస్తున్న ఆసరా పథకమే ఆధారంగా జీవిస్తున్న నిరుపేద వృద్ధ కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా నిలబడ్డాడు.మండల పరిధి హన్య తండాలో భూక్య దేవా కిమిని వృద్ధ దంపతులకు కాంగ్రెస్ మండల నాయకులు తాళ్ళూరి గంగాధర్ నిత్యవసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్,శాసనసభ్యులు డా, రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు.కూడు,గూడుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు తన వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.బాబు గారి ఆశయాలు కొనసాగిస్తానని వెల్లడించారు.ఆ వృద్ధ దంపతులు గంగాధర్ ను ఆత్మీయ అలింగణం చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.కన్నీరు తుడిచిన ఆయన నేనున్నా అని ధైర్యం చెప్పాడు.అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రిపోర్టర్ యువరాజును పరామర్శించారు.లచ్చతండలో స్థానికులతో మాటామంతి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడమకంటి రవి,వంకాయలపాటి రామారావు,శ్రీధర్,చందా మహేష్,పగిడిపల్లి అరుంధతీ వెంకటేశ్వర్లు,దార్ల వీరన్న,మేకపోతుల శ్రీనివాస్,డిజె శ్రీను,లాలు,రవి,దేవి సింగ్,బద్దు,కోబాల్,శీను,గోవిందు,సీత బాపూజీ,జగన్,అజ్మీరా రాంలాల్,ఇస్లావత్ వెంకన్న,బాధవత్ నరేష్,బానోత్ సాయి, బత్తుల రాజు, పందిరి ఉపేందర్,వీరబాబు, అవనగంటి నగేష్, తదితరులున్నారు.

# బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్,ను సందర్శించిన ఏసీపీ పార్థసారధి

**బచ్చన్నపేట అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**

బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ను జనగామ ఏసీపీ పార్థసారధి మంగళవారం సందర్శించి పలురికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆన్యువల్ ఇన్స్పెక్షన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ సిబ్బందికి సంబంధించిన కిట్ లను పరిశీలించి పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్స్ గురించి రోడ్ యాక్సిడెంట్లు జరిగే ప్రదేశాలను గుర్తించి కోర్టు పరిధిలో వున్న కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ పార్థసారధి మాట్లాడుతూ.పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్స్,లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.ప్రజా పిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,నేర దర్యా ప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులపై మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్మెట్ట సీఐ ఎం. అబ్బయ్య,బచ్చన్నపేట ఎస్సై ఎస్కె.హమీద్,హెడ్ కానిస్టేబుల్ బి.నర్సిరెడ్డి,కానిస్టేబుల్స్ ఎండి.జామాలుద్దీన్,ఎన్ రాకేష్,వై.శ్రీనివాస్ రెడ్డి,కే. సత్యనారాయణ,పి. విద్యాలక్ష్మి,లు తదితరులు పాల్గొన్నారు.






# బచ్చన్నపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఇజ్జగిరి చంద్రశేఖర్

**బచ్చన్నపేట అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**

బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా బండ నాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్ నియమితులయ్యారు. మంగళవారం జనగామ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి.బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి.సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.మాట్లాడుతూ. పార్టీ కార్యక్రమాల పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల నిరంతరం చురుకుగా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ జేయలని తెలిపారు.ఏవైనా కల్పితాలను, ప్రతి పక్ష పార్టీ ల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని, అనేక



సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇజ్జగిరి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- బిజెపి బలోపేతానికి సభ్యత్వం చేయాలి**

**- భూక్య జవహర్ లాల్ పిలుపు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,బిజెపి బలోపేతానికి సభ్యత్వం చేయాలని భూక్య జవహర్ లాల్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భూక్య జవహర్ లాల్ ములుగు జిల్లా క్రియాశీల ప్రముఖ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా తిరిగి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ విశ్వకర్మయోజన, ఆయుష్మాన్ భారత్, తదితర ముఖ్యమైన పథకాలను అన్ని వర్గాల ప్రజలు ధరఖాస్తు చేసి లబ్ది పొందాలని ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని అందరం సభ్యత్వ నమోదు చేసి గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరిపాలనకు మనం మద్దతుగా తెలంగాణలో సైతం బిజెపి అధికారం దిశగా ప్రభుత్వ వ్యతిరేక



విదినాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి అండగా ఉంటున్న భారతీయ జనతా పార్టీని ఆదరించాలని ప్రజలను కోరుతూ సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్,శరత్, సోనసింగ్.శివుడు.అశోక్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు





**కేసముద్రం ,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో మంగళవారం ముందస్తుగా దీపావళిపర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నరకాసుర సంహారం నిర్వహించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం అన్నారు. చతుర్దశి నాడు నరకాసురున్ని శ్రీకృష్ణుడు సంహరించగా ఆ తర్వాత రోజు ప్రజలంతా దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారన్నారు. హిందువులతోపాటు జైనులు, బౌద్ధులు, సిక్కులు ఇతర మతస్తులు ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నరకాసుర సంహార ఘట్టం ను ప్రతిబింబించేలా శ్రీకృష్ణుడి, సత్యభామ మరియు నరకాసురుని వేషాలతో చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. చివరగా పటాసులు పేల్చి దీపావళి వేడుకలను ముగించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లను అభినందించిన

**-జిల్లా కలెక్టర్...రోహిత్ సింగ్**



**బచ్చన్నపేట అక్టోబర్29 (ప్రజాజ్యోతి):**

జనగామ జిల్లా రా రైస్ మిల్లర్లు14 మంది జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగును మంగళవారం కలిసి అసోసియేషన్ సభ్యులు మొత్తం ఖరీఫ్ 2023-24 సంబంధించి సంపూర్తిగా బియ్యం సరఫరా చేసినట్లుగా తెలిపారు.అందుకు అడిషనల్ కలెక్టర్ వారిని అభినదందించారు. ప్రత్యేకంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి కృషిని ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్ లో కూడా ఇలాగే నిర్ణీత సమయంలో టార్గెట్ పూర్తి చేయాలని కష్టపడే మీకు అందరికీ జిల్లా తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ అసోసియేషన్ కు సంబంధించి ఖరీఫ్2023-24 సీజన్ కు గానూ 2,48,012 పూర్తిగా సరఫరా చేసి ఉత్తమ అసోసియేషన్ గా ప్రశంసలు అందుకున్నారు.